# ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

**కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న వారికి భరోసా కల్పిస్తున్న సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం**

**ఆరవ రోజు కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య సేవలు**

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మాడ్గుల మండల కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శంకర నేత్రాలయ ఉచిత కంటి వైద్య శిభిరం రెండు రోజులుగా 56 మంది పేషెంట్లకు విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి చేయడం జరిగింది.ఆరు రోజులుగా దాదాపు 4000 మందివరకు శిబిరానికి హాజరవ్వగా 2,672 మందికి ఉచిత కంటి పరీక్షల నిర్వహణ,చేయడం జరిగింది.1750 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ చేయగా 150 మందికి పైగా పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక అయినట్లు తెలిపారు. రేపటితో ముగియనున్న ఉచిత కంటి పరీక్షలు 29తారీఖు సోమవారం వరకు కొనసాగనున్న ఆపరేషన్ల ప్రక్రియ,ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలతో బాధపడుతూ, సరైన అవగాహన లేక,ఆర్థిక ఇబ్బందులతో కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న గ్రామీణ ప్రజలకు ఈ శిభిరం ద్వారా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి భరోసా కల్పిస్తున్నారు అని ఈ శిబిరానికి వస్తున్న విశేషమైన స్పందన చూస్తుంటే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందిస్తున్న సేవల పట్ల ప్రజలకున్న విశ్వాసానికి ప్రతీక అని తెలియజేశారు,ప్రజల ఆశీర్వాదంతో ఇలాంటి మరిన్ని గొప్ప కార్యక్రమాలతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రజలకు సేవచేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. క్యాంప్ వివరాలు.1,000 మందికి పైగా హాజరవ్వగా.650 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా,400 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని,30 మంది వరకు పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక అయ్యారని తెలిపారు, రేపటితో ముగియనున్న ఉచిత కంటి పరీక్షలను అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మాడ్గుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి, సబ్యులు రచ్చ శ్రీరాములు, చంద్రశేఖర్, కొండల్, యాదయ్య, శేఖర్, శ్రీపతి, నాగిళ్ళ శివ, ఎరుకలి శివ, శ్రీను, భాస్కర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవళికను అత్యాచారం చేసి చంపిన నిందితులను బహిరంగ ఎన్కౌంటర్ చేయాలి




**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్ /గండీడ్:** ఈరోజు మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం నంచర్ల గేట్ చౌరస్తాలో ప్రెస్ మీట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట్ మండలం వేముల గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన మాల ప్రవళిక అనే అమ్మాయిని ఈ నెల 17 తారీకు రోజు రాత్రి సమయంలో గ్రామంలో ఉన్నటువంటి రైతు వేదిక దగ్గర అమ్మాయిని రేప్ చేసి చంపడం జరిగింది. అత్యాచారంకు పాల్పడి చంపిన నలుగురు నిందితులను బహిరంగ ఎన్కౌంటర్ చేయాలని అదేవిధంగా బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అగ్రకులాలకు ఒక న్యాయం దళితులకు ఒక న్యాయమా అని పలువురు నాయకులు ప్రశ్నించారు. సమాజంలో దళిత మహిళలపై అత్యాచారాలు చేసి చంపిన కూడా ఇప్పటికీ పది రోజులు గడుస్తున్నా స్పందించక పోవడం ఎంతవరకు సమంజసమని డిమాండ్ చేస్తున్నారు. నిందితులను వెంటనే ఎన్కౌంటర్ చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని చాలామంది నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో గండీడ్ మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న, ఉమ్మడి గండీడ్ మండల మాజీ జెడ్పీటీసీ జంగాల్ల వెంకటయ్య,పరిగి నియోజకవర్గ పరిరక్షణ వేదిక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్, మహమ్మదాబాద్ మాజీ ఎంపిటిసి వేణు గౌడ్,రంగారెడ్డి పల్లి మాజీ ఎంపిటిసి కిష్టయ్య, జూలపల్లి మాజీ సర్పంచ్ ఎం.రామచంద్రయ్య, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, వ్యవసాయ వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు బద్దుల రాజు,గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హస్నబాద్ వెంకటయ్య, స్వేరోస్ జిల్లా అధ్యక్షులు జంగాల్ల విజయ్ కుమార్,ఎమ్మార్పీఎస్ గండీడ్ మండల అధ్యక్షులు కొండాపూర్ దస్తయ్య, నంచర్ల ఉమ్మడి మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు మాలే వెంకటయ్య, జోగు అంజిలయ్య, గాదిర్యాల్ చంద్రయ్య,రుసుంపల్లి గోసాయి వెంకటయ్య, బొక్కి కిష్టయ్య, మాలే దాసు, వార్ల కృష్ణయ్య,పోతగల్ల మైబు, నల్లోల్ల శ్రీనివాస్,వెంకటయ్య, రాములు, సంటె శ్రీనివాస్, మంగంపేట కృష్ణయ్య, నంచర్ల జోగు శ్రీనివాస్,మణెమ్మ, మల్లమ్మ, వెంకటమ్మ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వార్డ్ మెంబర్ రాజేశ్వరికి ఘన సన్మానం

**జనరల్ సీట్లో మహిళ గెలుపు ప్రజా విశ్వాసానికి నిదర్శనం**

**బ్లాక్ కాంగ్రెస్ నేత తొట్ల తిరుపతి యాదవ్**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** బుజ్జక్క అలియాస్ రాజేశ్వరి కన్నాల 1వ వార్డ్ మెంబర్గా విజయం సాధించిన సందరరేగా ఆమెను బ్లాక్ కాంగ్రెస్ నాయకులు తొట్ల తిరుపతి యాదవ్ ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, జనరల్ సీట్లో మహిళ అభ్యర్థి గెలుపు సాధించడం ప్రజాస్వామ్యంలో ఒక విశేషమని పేర్కొన్నారు. రాజకీయాల్లో మంచితనం, సేవా తత్వం ఉంటే ప్రజలు తప్పకుండా గుర్తించి ఆదరిస్తారని రాజేశ్వరి విజయం ద్వారా స్పష్టమైందన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తూ వార్డుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా ఆమె నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ నూట ఒకటో వార్షికోత్సవం

**రామగుండంలో పతాకావిష్కరణలు**




**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** భారత గడ్డపై ఎర్రజెండా వందేళ్లు పూర్తి చేసుకుని నూట ఒకటో వసంతంలోకి అడుగుపెట్టిన సిపిఐ పార్టీ ఆవిరావే దినోత్సవ వేడుకలు రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో గోదావరిఖని భాస్కరరావు భవన్లో, ఖని చౌరస్తాలో జరిగిన కార్యక్రమాల్లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోసిక మోహన్ లు పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. దీనికి ముందు నగరంలోని వివిధ డివిజన్లలో పార్టీ పతాకావిష్కరణలు నిర్వహించారు.ఈ సందరరేగా నేతలు మాట్లాడుతూ, 1925లో ఆవిరవించిన సిపిఐ పార్టీ వందేళ్లుగా అధికారం కోసం కాకుండా ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల పక్షాన సిపిఐ నిలబడిందని పేర్కొన్నారు.వచ్చే జనవరి 18న ఖమ్మంలో నిర్వహించే శత వార్షికోత్సవ ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచే కాంగ్రెస్ పార్టీ బలోపేతం

**సంస్థాగత నిర్మాణంపై సమీక్ష సమావేశం.**

**ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్.**



**అగ్నిధారన్యూస్, (రామగుండం):** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్థానిక క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాక్స్ బోర్డు చైర్మన్ అజ్మతుల్ల హుస్సేన్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచే బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పరస్పర సమన్వయంతో పనిచేసి పార్టీని ప్రజల్లో మరింత బలంగా నిలపాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజ్ కుమార్

**ముఖ్యమంత్రి ప్రజా వ్యవహారాల ప్రధాన సలహాదారుడిని మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు**



**అగ్నిధార న్యూస్, (బంజారాహిల్స్):** తెలంగాణ రాష్ట్ర నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు, దళిత రత్న అవార్డు గ్రహీత గజ్జె రాజ్కుమార్ గురువారం తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు, సీఎం ప్రజా వ్యవహారాల శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న వేం నరేందర్ రెడ్డిని ఆయన జన్మదిన సందరరేగా బంజారాహిల్స్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా గజ్జె రాజ్కుమార్ వేం నరేందర్ రెడ్డికి దీరాయుష్షు, ఆరోగ్యంతో పాటు ప్రజాసేవలో మరిన్ని గొప్ప పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజా వ్యవహారాల్లో ఆయన అందిస్తున్న సేవలు రాష్ట్రాభివృద్ధికి దోహదపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేతకాని సంఘ నాయకులు దుర్గం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దుఃఖంలోనూ మానవత్వం చాటిన కుటుంబం

**నేత్రదానంతో ఇద్దరికి చూపు**

**మల్లమ్మ కుటుంబానికి అభినందనలు**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :**పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన దాసరి మల్లమ్మ (62) అనారోగ్యంతో కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. కుటుంబానికి ఆధారమైన ఆమె మృతితో విషాదంలో మునిగిన కుటుంబ సభ్యులు, మానవత్వాన్ని చాటుతూ ఆమె నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపును అందించారు.తెలంగాణ మహిళా మిత్ర అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ సూచన మేరకు కత్తెరమల్ల రమేష్, గోసిక శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. దీంతో మల్లమ్మ భర్త రాంచందర్, కుమారుడు కోడలు పద్మారావు కావ్య, కూతుళు అల్లుళ్లు సువర్ణ గోపాల్, మాధవి రాజు, సుష్మా కుమార్ కార్నియాలను దానం చేయడానికి అంగీకరించారు.సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలను సేకరించి హైదరాబాద్లోని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్కు తరలించారు.దుఃఖ సమయంలోనూ ఉదాత్త మనసుతో నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు, తెలంగాణ మహిళా మిత్ర నాయకులు, మాజీ కార్పొరేటర్లు తదితరులు అభినందించారు.

## జర్నలిజంపై 'మోడీ' గొడ్డలిపెట్టు

**లేబర్ కోడ్లతో పత్రికా స్వేచ్ఛకు మంగళం**

**వేతన బోర్డుల రద్దుతో యాజమాన్యాల దయాదాక్షిణ్యాలపైనే జర్నలిస్టులు**

**అప్రజాస్వామిక నిర్ణయాలపై ధ్వజమెత్తిన దుర్గం నగేష్**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్లు దేశంలో స్వేచ్ఛాయుత జర్నలిజంపై చావుదెబ్బ కొట్టాయని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే సంక్షోభంలో ఉన్న మీడియా రంగాన్ని, ఈ నూతన చట్టాలు మరింత అగాధంలోకి నెట్టాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల రక్షణ కవచాల్లాంటి వేతన బోర్డులు, వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను రద్దు చేయడం అప్రజాస్వామికమని దుయ్యబట్టారు.గతంలో వేతన బోర్డుల ద్వారా జర్నలిస్టులు, నాన్-జర్నలిస్టులు తమ సమస్యలపై జాతీయ స్థాయిలో గళమెత్తే అవకాశం ఉండేదని, పత్రికల ఆదాయం, సర్క్యులేషన్ ఆధారంగా వేతనాలు నిర్ణయించే వ్యవస్థ ఉండేదని నగేష్ గుర్తు చేశారు. "మోడీ ప్రభుత్వం ఆ భద్రతను పూర్తిగా తొలగించి, జర్నలిస్టులను యాజమాన్యాల దయాదాక్షిణ్యాలకు అప్పగించింది. 1955 వర్కింగ్ జర్నలిస్టు చట్టాన్ని నీరుగార్చి, వారిని సాధారణ 'వర్కర్' కేటగిరీలోకి మార్చడం దారుణం. ఇది కేవలం వేతనాల సమస్య మాత్రమే కాదు, పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడి" అని ఆయన మండిపడ్డారు. పత్రికా యాజమాన్యాలు 'ఫేక్' కంపెనీలను సృష్టించి సిబ్బందిని మోసం చేస్తున్నా, గతంలో చట్టాలు అడ్డుపడేవని, ఇప్పుడు కొత్త కోడ్ల ద్వారా ప్రభుత్వం యాజమాన్యాలకు సర్వ హక్కులు కల్పించిందని నగేష్ విమర్శించారు. "ఎడిటర్లను కూడా సామాన్య కార్మికుల మాదిరిగా ఒక నెల నోటీసుతో తొలగించే వెసులుబాటు కల్పించడం అంటే.. వారి కలంపై యాజమాన్యాల కత్తిని వేలాడదీయడమే. 300 మంది లోపు సిబ్బంది ఉన్న సంస్థల్లో జర్నలిస్టులకు రక్షణ కరువైంది. గ్రాట్యుటీ విషయంలోనూ నిబంధనలను కఠినతరం చేసి సిబ్బందిని బలిపశువులను చేస్తున్నారు" అని ధ్వజమెత్తారు.2014-2019 మధ్య కాలంలో మీడియా కార్పొరేటీకరణ వేగంగా జరిగిందని, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే సీనియర్ జర్నలిస్టుల తలలు తెగిపడటం మనం చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. స్వతంత్రంగా వ్యవహరించే వారికి భౌతిక దాడుల నుంచి కూడా రక్షణ లేకుండా పోయిందన్నారు. " జర్నలిస్టులు భావ ప్రకటన స్వేచ్ఛకు స్వరతంతువుల్లాంటి వారు. వారిని బలహీనపర్చడం అంటే సమాచారం పొందే ప్రజల హక్కును కాలరాయడమే. మోడీ ప్రభుత్వం తన అప్రజాస్వామిక నిర్ణయాలకు వంతపాడే మీడియా సంస్థల ప్రయోజనాల కోసమే ఈ అరాచక చట్టాలను తెచ్చింది" అని డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ విమర్శించారు.

